


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 83 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా మంగళవారం 3 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥


VOLUME :1 ISSUE : 83 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST TUE 3 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# రాష్ట్రంలో హింసను ప్రేరేపించాలని చూస్తోంది..


## వైసీపీపై చంద్రబాబు ఫైర్

- అధికారం కోల్పోయామనే అసహనంతో రెచ్చగొట్టేందుకు యత్నం
- ఆ పార్టీ ట్రాప్ లో పడొద్దంటూ పార్టీ నేతలకు సూచన
- మంత్రులు, టీడీపీ సీనియర్ నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్



ఆంధ్రప్రదేశ్ లో అలజడి సృష్టించాలని, హింసను ప్రేరేపించాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. ఇందులో భాగంగానే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దని టీడీపీ నేతలకు ఆయన సూచించారు. ఈ మేరకు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో ఆయన ఈ రోజు ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని చంద్రబాబు చెప్పారు. అందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని, సంయమనం పాటించాలని చెప్పారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ రెచ్చగొట్టే చర్యలకు దిగుతోందన్న చంద్రబాబు.. ఆ పార్టీ ఉచ్చులో పడి టీడీపీ శ్రేణులు సంయమనం కోల్పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సీనియర్ నేతలదేనని చెప్పారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైసీపీ పుట్టిందని, ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని అన్నారు.


ఈ సందర్భంగా తప్పుచేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీని రాష్ట్ర ప్రజలు ఛీదరించుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలో తాము చేసిన పాపాల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలని ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న టీడీపీ అజెండా సహజంగానే వైసీపీ నేతలకు నచ్చదని చంద్రబాబు గుర్తుచేశారు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు.



## నలుగురు మయన్మార్ మాఫియా సభ్యులను ఉరితీసిన చైనా

- మయన్మార్ కేంద్రంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంతో శిక్ష అమలు
- ఆరుగురు చైనీయుల మరణానికి కారణమైనట్లు తేలడంతో గత ఏడాది ఉరిశిక్ష విధించిన కోర్టు
- శిక్షను అమలు చేసినట్లు స్థానిక మీడియా వెల్లడి

- మిగతా 2లో



## దలైలామాకు గ్రామీ అవార్డు.. తీవ్రంగా స్పందించిన చైనా

- 90 ఏళ్ల వయస్సులో మెడిటేషన్ అనే ఆల్బమ్‌కు అవార్డు
- దలైలామా పూర్తిగా ఆధ్యాత్మికపరమైన వ్యక్తి కాదన్న చైనా
- చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపణ

- మిగతా 2లో



## ఇదేనా మీ రూల్ ఆఫ్ లా?

### కూటమి ప్రభుత్వంపై రోజా ఫైర్

- చంద్రబాబు ప్రభుత్వంపై మాజీ మంత్రి రోజా తీవ్ర విమర్శలు
- అధికారంలోకి రాగానే వైసీపీ నేతలపై దాడులు చేస్తున్నారని ఆరోపణ
- పలువురు మాజీ మంత్రులు, నేతల ఇళ్లపై దాడులు జరిగాయన్న రోజా
- ఇదేనా చంద్రబాబు చెప్పిన 'రూల్ ఆఫ్ లా' అని సూటి ప్రశ్న
- సాక్షి, డెక్కన్ క్రానికల్ కార్యాలయాలపైనా దాడులని వెల్లడి

తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ నేతలు, వారి ఆస్తులు, పార్టీ కార్యాలయాలే లక్ష్యంగా దాడుల పరంపర కొనసాగుతోందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఈ పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్న 'రూల్ ఆఫ్ లా' (చట్టబద్ధమైన పాలన) ఇదేనా? అంటూ ఆమె సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలపై జరిగిన దాడుల జాబితాను ఆమె వివరించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్, కొడాలి నాని, పేర్ని నాని, దాడిశెట్టి రాజా ఇళ్లతో పాటు, వల్లభనేని వంశీ, ముద్రగడ పద్మనాభం, భూమన కరుణాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వంటి సీనియర్ నేతల నివాసాలపై దాడులు జరిగాయని ఆమె పేర్కొన్నారు. హిందూపురం

- మిగతా 2లో



# ఏపీ, తెలంగాణలకు హైస్పీడ్ రైళ్లు గేమ్ ఛేంజర్.. బెంగళూరుకు 2 గంటల్లో చేరుకోవచ్చు

- తెలంగాణ, ఏపీ, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందన్న కేంద్రమంత్రి
- బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,454 కోట్లు కేటాయింపు
- హైదరాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరుకు మూడు హైస్పీడ్ రైళ్లు రానున్నాయని వెల్లడి

హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగు పెడతాయని, హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. హైస్పీడ్ కారిడార్‌తో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,454 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ హైస్పీడ్ రైళ్లు ఉభయ తెలుగు రాష్ట్రాలకు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) గేమ్ ఛేంజర్‌గా మారతాయని వెల్లడించారు. హైదరాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరుకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయని, దీంతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని అన్నారు. పుణేకు గంట 55 నిమిషాలు, చెన్నైకి 2 గంటల 55 నిమిషాల్లో చేరుకోవచ్చని అన్నారు.

## లోక్‌సభలో రాహుల్ vs కేంద్రం..

### ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంపై వాగ్వాదం

- భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడిందనే మాట నేను చెప్పింది కాదు: రాహుల్ గాంధీ
- స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ నరవణే తన పుస్తకంలో రాశారని వెల్లడి
- ఈ పుస్తకం బయటకు వస్తే ప్రజలకు విషయం తెలుస్తుందని కేంద్రానికి భయం పట్టుకుందని వ్యాఖ్య
- దేశ భద్రతకు సంబంధించిన అంశాన్ని లోక్ సభలో లేవనెత్తేందుకు అనుమతించడం లేదని ఆరోపణ



లద్దాఖ్, డోక్లాం ప్రతిష్టంభన గురించి కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో లేవనెత్తిన ప్రశ్నలతో గందరగోళం నెలకొంది. చైనా సైన్యం భారత సరిహద్దుల్లోకి చొరబడుతోందని ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాసిన కొన్ని అంశాలను ఓ మ్యాగజైన్ ప్రచురించింది. ఆ వివరాలను రాహుల్ లోక్‌సభలో ప్రస్తావించారు. ఆయన వ్యాఖ్యలను కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్ ఖండించారు. రాహుల్ చెబుతున్న పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని.. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాల గురించి ఎలా మాట్లాడతారని

- మిగతా 2లో



## మాకు ప్రాణహాని ఉంది..

### భద్రత కోసం హైకోర్టును ఆశ్రయించిన జోగి రమేశ్


- ఇంటిపై టీడీపీ శ్రేణులు దాడి చేశాయని పిటిషన్‌లో ఆరోపణ
- దాడి జరుగుతున్నా పోలీసులు చోద్యం చూశారని ఆయన కుమారుడి ఆవేదన
- తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని కోర్టుకు విన్నపం
- లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ జరపనున్న హైకోర్టు

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ తన భద్రత విషయమై ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని తన నివాసంపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారని ఆరోపిస్తూ, తనకు భద్రత కల్పించాలని

- మిగతా 2లో

# పిలిస్తే సిట్ విచారణకు వెళ్లి సహకరిస్తా

- ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై కవిత కీలక వ్యాఖ్యలు
- విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు
- త్వరగా పూర్తిచేసి దోషులను శిక్షించాలని డిమాండ్



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ట్యాపింగ్ వ్యవహారంలో విచారణను తొందరగా ముగించి దోషులకు శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సిట్ విచారిస్తున్న విషయం తెలిసిందే

- మిగతా 2లో



## వైసీపీ నేతలతో సజ్జల, బొత్స కీలక భేటీ

- అంబటి అరెస్ట్ తో ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు
- తిరుమల ప్రతిష్ఠ దిగజార్చేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న సజ్జల, బొత్స
- వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### ఏపీలో శాంతి భద్రతల వైఫల్యానికి ఎవరు కారణం?

శాంతి భద్రతల వైఫల్యం ఏ ప్రభుత్వానికైనా చెడ్డపేరు తెస్తుంది. ఎన్ని మంచి పనులు చేసినా.. ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా శాంతిభద్రతల సమస్య మాత్రం ప్రజల్లోకి తొందరగా చొరబడుతుంది. గత వైసీపీ ప్రభుత్వంలోనూ అదే జరిగింది. నాడు జగన్ ప్రభుత్వం టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించడంతో పాటు చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో పాటు అనేక రకాలుగా లా అండ్ ఆర్డర్ సమస్య ఆ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోవడానికి కారణమయింది. ఇప్పుడు అదే సమస్య కూటమి ప్రభుత్వంలోనూ స్పష్టంగా కనిపిస్తుంది. ఎక్కడ చూసినా ఘర్షణలు, హత్యలు, అత్యాచారాలు ప్రభుత్వానికి చెడ్డపేరును తెచ్చిపెడుతున్నాయి.

**శాంతి భద్రతలు...**

నియోజకవర్గాల స్థాయిలో శాంతి భద్రతలు అదుపు తప్పడంపై వాటి ప్రభావం రానున్న ఎన్నికల్లో పడే అవకాశముందన్న ఆందోళన సీనియర్ నేతల్లోనూ వ్యక్తమవుతుంది. అందులో సోషల్ మీడియా వచ్చిన తర్వాత ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే ప్రజలకు తెలిసిపోతుంది. పోలీసులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. కానీ పోలీసుల తీరు కూడా ఆక్షేపణీయంగానే కనిపిస్తుంది. ఎవరి నుంచి వచ్చిన ఆదేశాలు మాత్రమే తెలియదు కానీ మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ల ఇళ్లపై దాడులు జరిగిన సమయంలో పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరించడాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు. ఇంత బీభత్సం జరుగుతున్నా పోలీసులు పట్టనట్లు వ్యవహరించడాన్ని బట్టి చూస్తే శాంతిభద్రతల పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**వివాదానికి కారణమైన ఫ్లెక్సీలను...**

అసలు వివాదానికి కారణమైన ఫ్లెక్సీలను ముందుగానే పోలీసులు తొలగించి ఉంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. రెండు రాజకీయ పార్టీల మధ్య పోరు ఉన్న సమయంలో వివాదాస్పద ఫ్లెక్సీలను పెడితే ఖచ్చితంగా అక్కడ శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతాయని చెప్పాలి. ఆ మాత్రం కూడా తెలియకుండా పోలీసు శాఖ నిద్రమత్తులో జోగుతుండటాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారు. ఆరోజు ఫ్లెక్సీని తొలగించి ఉంటే ఇటు టీడీపీ, అటు వైసీపీ నేతల మధ్య ఘర్షణ తలెత్తి ఉండేది కాదని, అలాగే మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేసిన వారిపై కేసులు పెడితే జోగి రమేష్ ఇంటిపై దాడికి సాహసించి ఉండే వారు కాదన్నది కూడా అంతే వాస్తవమని న్యాయవాదులు కూడా చెబుతున్నారు. ఏపీలో జరుగుతున్న ఈ వివాదాలకు పోలీసుల వైఫల్యమే కారణమన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది.

# వైసీపీ నేతలతో సజ్జల, బొత్స కీలక భేటీ

ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టించాయి. ఈ క్రమంలో రాంబాబుపై కేసు నమోదు కావడం... కోర్టు ఆయనకు రిమాండ్ విధించడం తెలిసిందే. తాజాగా, మరో మాజీ మంత్రి జోగి రమేశ్ పై కూడా కేసు నమోదయింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల వైసీపీ నేతలతో పార్టీ ముఖ్య నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఈ రెండు ఉమ్మడి జిల్లాలకు చెందిన మాజీ మంత్రులు, జిల్లాల పార్టీ అధ్యక్షులు, సమన్వయకర్తలు హాజరయ్యారు. ఇటీవల చోటు చేసుకుంటున్న అంశాలపై పార్టీ నేతలు ఎలా స్పందించాలనే అంశంపై సజ్జల, బొత్స సూచనలు చేశారు. తిరుమల ప్రతిష్ఠ దిగజార్చే విధంగా కూటమి వ్యవహరిస్తోందని ఈ సందర్భంగా నేతలు అన్నారు. కూటమి ప్రభుత్వ ఆగడాలను నిలువరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వాస్తవాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చెప్పారు. పార్టీ నేతలకు భద్రత కల్పించేందుకు పోరాటం చేయాలని తెలిపారు.

# ఇదేనా మీ రూల్ ఆఫ్ లా?

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ కార్యాలయం, మార్గాని భరత్ కార్యాలయాలపై కూడా దాడి చేశారని తెలిపారు. అంతేకాకుండా, దేవినేని అవినాశ్, విడదల రజినిపై దాడికి యత్నించారని, ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్‌పై దాడి జరిగిందని వివరించారు. తనపై కూడా ఓ వ్యక్తిని ప్రయోగించి బూతులతో దాడి చేయిస్తున్నారని రోజా ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ దాడులు కేవలం రాజకీయ నాయకులకే పరిమితం కాలేదని, పత్రికా కార్యాలయాలపైనా జరిగాయని రోజా ఆరోపించారు. సాక్షి, డెక్కన్ క్రానికల్ మీడియా సంస్థల ఆఫీసులపై జరిగిన దాడులను ఆమె తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకోవడం దారుణమని, చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని రోజా విమర్శించారు. ఈ దాడులన్నింటికీ ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని ఆమె స్పష్టం చేశారు.

# లోక్‌సభలో రాహుల్ VS కేంద్రం..

## ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంపై వాగ్వాదం

- మొదటి పేజీ తరువాయి

రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు.దీంతో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సభను అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని అమిత్ షా మండిపడ్డారు. స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ..వార్తాపత్రికల క్లిప్పింగులు, ప్రచురణ కాని పుస్తకాలకు సంబంధించిన విషయాలను లోక్‌సభలో ప్రస్తావించకూడదని రూల్ బుక్ నియమాలను చదివి వినిపించారు. రాష్ట్రపతి ప్రసంగంపై, ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడాలని రాహుల్‌కు సూచించారు. మరోవైపు రాహుల్ మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీంతో సభాకార్యకలాపాలకు అంతరాయం కలగడంతో లోక్‌సభను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# పిలిస్తే సిట్ విచారణకు వెళ్లి సహకరిస్తా

- మొదటి పేజీ తరువాయి

. ఈ కేసులో అధికారులకు సహకరించేందుకు తాను సిద్ధమని చెప్పారు. అధికారులు పిలిస్తే తాను విచారణకు హాజరవుతానని కవిత తెలిపారు. ఈ మేరకు ఈ రోజు ఉదయం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ మొదలై రెండు సంవత్సరాలు గడించిందని గుర్తుచేశారు. విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు గుప్పించారు. విచారణ ఇంకెప్పుడు ముగుస్తుందని, దోషులను ఎప్పుడు శిక్షిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిట్ విచారణలో ఏం జరిగిందనే వివరాలను కేసీఆర్ బయటపెడతారని భావిస్తున్నట్లు ఆమె చెప్పారు. కేసు విచారణనే తప్పుబడుతున్నట్లు కేటీఆర్ మాట్లాడటం సరికాదని కవిత అభిప్రాయపడ్డారు. చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత, అధికారులకు సహకరించాల్సిన విధి ప్రతీ పౌరుడిపైనా ఉందని వ్యాఖ్యానించారు. గుంట నక్కలతో కలిసి డ్రామాలాడుతోందంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె మండిపడ్డారు. తన ఫోన్ ను, తన భర్త ఫోన్ ను ట్యాప్ చేశారనే అనుమానిస్తున్నట్లు చెప్పిన కవిత.. సిట్ విచారణకు అధికారులు పిలిస్తే వెళతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మాకు ప్రాణహాని ఉంది..

- మొదటి పేజీ తరువాయి

కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఆయన కుమారుడు జోగి రోహిత్ కుమార్ కూడా హైకోర్టులో మరో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు.తమ ఇంటిపై దాడి జరిగే అవకాశం ఉందని పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చినా వారు స్పందించలేదని రోహిత్ తన పిటిషన్‌లో ఆరోపించారు. గుంపులుగా వచ్చిన వ్యక్తులు దాడి చేస్తుంటే, అక్కడే ఉన్న పోలీసులు నిలువరించకుండా కేవలం ప్రేక్షకపాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. తమకు, తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, వెంటనే భద్రత కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆధారాలుగా కోర్టుకు సమర్పిస్తున్నట్లు పిటిషన్‌లో తెలిపారు. ఈ రెండు పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానం కాసేపట్లో విచారణ జరపనుంది.

# నలుగురు మయన్మార్ మాఫియా సభ్యులను ఉరితీసిన చైనా

మయన్మార్ కేంద్రంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంగా నలుగురికి చైనాలో ఉరిశిక్ష అమలు చేశారు. ఈ మేరకు బాయి ఫ్యామిలీ మాఫియాకు చెందిన నలుగురికి ఉరిశిక్ష అమలు చేసినట్లు షెంజెన్ ఇంటర్మీడియేట్ పీపుల్స్ కోర్టు వెల్లడించింది. హత్యలు, టెలికాం మోసం, డ్రగ్ ట్రాఫికింగ్‌తో పాటు ఆరుగురు చైనీయుల మరణానికి కారణమైనట్లు తేలడంతో గత ఏడాది కోర్టు ఈ శిక్ష విధించింది. తాజాగా దానిని అమలు చేసింది.

ఆన్‌లైన్ మోసాలతో పాటు వివిధ కేసులు ఎదుర్కొంటున్న ఈ గ్యాంగులపై చైనా కొంతకాలంగా తీవ్ర చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మయన్మార్‌కు చెందిన నేర ముఠాకు చెందిన సభ్యులకు మరణశిక్షను అమలు చేసినట్లు ఇటీవల స్థానిక మీడియా పేర్కొంది.

వేల కోట్ల రూపాయల కుంభకోణాలు, జూద కార్యకలాపాలకు పాల్పడుతున్న ఈ మాఫియా, తమ వద్ద పనిచేస్తూ తప్పించుకునేందుకు ప్రయత్నించిన 14 మంది చైనీయుల ప్రాణాలను తీసిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈక్రమంలో ముఠాలోని నలుగురికి శిక్షను అమలు చేసినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ శిక్షను ఎప్పుడు అమలు చేశారనేది తెలియరాలేదు.

# దలైలామాకు గ్రామీ అవార్డు.. తీవ్రంగా స్పందించిన చైనా

టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా ప్రతిష్ఠాత్మక గ్రామీ అవార్డు గెలుచుకున్నారు. బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీ టెల్లింగ్ రికార్డింగ్ జాబితాలో ఆయన ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. 90 ఏళ్ల వయస్సులో 'మెడిటేషన్' అనే ఆల్బమ్‌కు గాను దలైలామాను ఈ అవార్డు వరించింది. దలైలామాకు గ్రామీ అవార్డు ఇవ్వడాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. దీనిని ఉపయోగించుకుని చైనా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంది.దలైలామా పూర్తిగా ఆధ్యాత్మికపరమైన వ్యక్తి కాదని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ ఓ మీడియా సమావేశంలో అన్నారు. మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడుతున్న రాజకీయ ప్రవాసి అని ఆయనపై ఆరోపణలు గుప్పించారు.

ఈ అవార్డును బీజింగ్ వ్యతిరేక కార్యకలాపాలకు ఒక సాధనంగా ఉపయోగించుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దలైలామా మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలను ప్రోత్సహించే వ్యక్తి అన్నారు.

తనకు గ్రామీ అవార్డు రావడంపై దలైలామా స్పందించారు. ఇది తన వ్యక్తిగత విజయంగా చూడటం లేదని అన్నారు. శాంతి, కరుణ, పర్యావరణంపై శ్రద్ధ, మానవత్వం అనేవి మానవాళి శ్రేయస్సుకు అవసరమని పేర్కొన్నారు. గ్రామీ గుర్తింపు ఈ సందేశాలను మరింత విస్తృతంగా వ్యాప్తి చేయడంలో సహాయపడుతుందని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు.

## చంద్రబాబు ఆత్మరక్షణలో పడ్డారు: భూమన కరుణాకర్ రెడ్డి



తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి విషయంలో సీబీఐ నివేదిక వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మరక్షణలో పడ్డారని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. దీని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే వైసీపీ నేతలపై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డు ఇచ్చిన నివేదిక ప్రకారమే మాట్లాడానని చంద్రబాబు అంటున్నారని భూమన ఎద్దేవా చేశారు. టీటీడీకి ఈ బోర్డును పరిచయం చేసిందే జగన్ అని చెప్పారు. నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసే అవకాశమే లేదని సీబీఐ తెలిపిందని అన్నారు. చంద్రబాబు హయాంలోనే బోలేబాబా డెయిరీ నుంచి టీటీడీ నెయ్యి కొనుగోలు చేసిందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక బోలేబాబాను డిస్ క్వాలిఫై చేశామని అన్నారు.

తాను చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు క్షమాపణ చెప్పినప్పటికీ దాడులు చేశారని భూమన మండిపడ్డారు. అంబటి ఇంటి మీదకు 3 వేల మంది రౌడీలను పంపించారని అన్నారు. జోగి రమేశ్ ఇంటిపై కూడా ఉద్దేశపూర్వకంగానే దాడి చేశారని విమర్శించారు. పక్కా ప్రణాళిక ప్రకారమే అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై దాడులు జరిగాయని అన్నారు.

## కాపుల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు: నిమ్మల రామానాయుడు



కాపుల సంక్షేమం, అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి ఏమాత్రం లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాపుల భవిష్యత్తు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మరల్చుడానికే మాజీ మంత్రి అంబటి రాంబాబును అడ్డం పెట్టుకుని వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని రామానాయుడు ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దివంగత తల్లిదండ్రులను ఉద్దేశించి అంబటి వాడిన భాష సభ్యసమాజం తలదించుకునేలా ఉందని, అంత దారుణంగా మాట్లాడుతున్నా జగన్ ఎందుకు వారించలేదని ప్రశ్నించారు. ఇది జగన్ దర్శకత్వంలోనే జరుగుతున్న డ్రామా అని స్పష్టమవుతోందన్నారు.

**చరిత్రను గుర్తుంచుకోవాలి**

చరిత్రను గుర్తుచేస్తూ.. బ్రిటిష్ కాలం నుంచి ఉన్న కాపు రిజర్వేషన్లను కాంగ్రెస్ ముఖ్యమంత్రులు నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి రద్దు చేస్తే, దామోదరం సంజీవయ్య, చంద్రబాబు మాత్రమే వాటిని పునరుద్ధరించారని రామానాయుడు తెలిపారు. చంద్రబాబు ఎంతో కష్టపడి కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తే, అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ వాటిని రద్దు చేసి కాపులకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. కాపుల ఆరాధ్య దైవం వంగవీటి మోహన రంగాను 'రౌడీ' అని, 'చంపితే తప్పేంటి' అని అన్న గౌతమ్ రెడ్డికి ఆరు నెలల్లోనే ఫైబర్ నెట్ చైర్మన్ పదవి ఇచ్చి జగన్ సత్కరించారని మండిపడ్డారు. రంగా హత్యలో నిందితులుగా ఉన్నవారు వైసీపీ ప్రెస్‌మీట్లలో పక్కన కూర్చుని నీతులు చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. కాపుల కోసం పోరాడుతానన్న ముద్రగడ పద్మనాభం తన పేరు చివర 'రెడ్డి' అని తగిలించుకున్న తర్వాత కాపుల గురించి మాట్లాడటం ఆయన మనస్సాక్షికే వదిలేస్తున్నామన్నారు.

**బూతుల వల్లే వైసీపీ ఓటమి**

అంబటి రాంబాబు, జోగి రమేశ్, కొడాలి నాని వంటి నేతల బూతుల పురాణం కారణంగానే వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిందని, అధికారం కోల్పోయినా వారిలో మార్పు రాలేదని విమర్శించారు. లోకేశ్ పై జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలను మహిళాలోకం అసహ్యించుకుంటోందన్నారు. తప్పు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటే దానికి కులాన్ని ఆపాదించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పల్నాడు వెళ్లిన టీడీపీ నేతలు బొండా ఉమ (కాపు), బుద్ధా వెంకన్న (బీసీ)పై రాడ్లతో దాడి చేయించినప్పుడు జగన్‌కు వారి కులాలు గుర్తుకు రాలేదా అని నిలదీశారు.

**చట్టం తనపని తాను చేసుకుపోతుంది**

గతంలో టీడీపీ కార్యాలయంపై వైసీపీ గూండాలు దాడి చేసినప్పుడు అధికారంలో ఉన్న బొత్స సత్యనారాయణకు చట్టం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎప్పుడూ శాంతిభద్రతలకే పెద్దపీట వేస్తారని, తప్పు ఎవరు చేసినా చట్టం తన పని తాను చేసుకుపోతుందని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని రామానాయుడు గుర్తుచేశారు. రంగాను అవమానించిన వారికి అండగా నిలుస్తున్న వైసీపీకి ఆయన పేరును ఉచ్ఛరించే హక్కు కూడా లేదని, అభివృద్ధిని పక్కనపెట్టి కులాల మధ్య చిచ్చు పెట్టడమే జగన్ నైజమని మంత్రి తీవ్రంగా విమర్శించారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు పిలుపు....

**సీఐ వీరబాబు**

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 2:** గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పట్టణ సీఐ వీరబాబు ఆధ్వర్యంలో ఈరోజు పేరూరు గ్రామ పెద్దలతో కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, సామరస్యపూర్వక వాతావరణంపై సీఐ వీరబాబు గ్రామస్తులకు, పెద్దలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఐ వీరబాబు మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు: గ్రామంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే, వెంటనే ఉద్వేగాలకు లోనుకాకుండా గ్రామ పెద్దలందరూ ఒకచోట చేరి చర్చించుకోవాలని సూచించారు. విషయంపై పూర్తి అవగాహన తెచ్చుకొని వాస్తవాలు తెలుసుకో వాలన్నారు. కేవలం అవాస్తవాలు, అపోహల ఆధారంగా ఎటువంటి తొందరపాటు చర్యలకు



లేదా నిర్ణయాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. గ్రామస్తులంతా కులమతాలకు అతీతంగా సామరస్యపూర్వక వాతావరణంలో జీవించాలని కోరారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా పోలీసు శాఖకు సహకరించాలని, చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని సీఐ స్పష్టం చేశారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

## మురళీకృష్ణంరాజు చేతుల మీదుగా నూతన చర్చి నిర్మాణానికి శంకుస్థాపన.




**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 2:** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం లో రెవ.అంబటి ఎలీషా (భీమరాజు) విశ్వసమ్మ (పాప) ఆధ్వర్యంలో బెతెస్ధ యెరూషలేము దేవాలయం దైవసన్నిధి సంఘస్తులు నూతన చర్చ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మురళీకృష్ణంరాజుకు దైవ సేవకులు, సంఘస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు చేతులు మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.చర్చి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మురళీకృష్ణంరాజుకు ఈ సందర్భంగా దైవ సేవకులు, సంఘస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు, ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి,కోలా తాతబాబు,జువ్వల దొరబాబు,యెరూషలేము దేవాలయం,దైవసన్నిధి స్వస్థతశాల బిషప్ పి. జ్ఞానరాజు , క్రీస్తు దేవాలయం పాస్టర్ జోసెఫ్,యాళ్ల ఏసు,జువ్వల ముసలయ్య ,అంబటి గణేష్, యెరూషలేము దేవాలయం కమిటీ సభ్యులు యూత్ సభ్యులు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పాస్ పుస్తకం నీకేవైసీ పూర్తి చేసి రైతుల కు పంపిణీ చేయాలని

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 2:** రెవెన్యూ రికార్డుల్లో భూ హక్కులను ధృవీకరించే ముఖ్య డాక్యుమెంట్ పట్టాదారు పాస్ పుస్తకం నీకేవైసీ పూర్తి చేసి రైతుల కు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తాహసిల్దార్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం తాసిల్దారులతో కాన్ఫరెన్స్ నిర్వ హించి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ జిల్లా జాయిం ట్ కలెక్టర్ నిశాంతి సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పట్టాదారు పాస్ పుస్తకం పొందడానికి భూమి యజమాని పట్టాదారు అర్హత తప్పనిసరిగా పొందాల న్నారు. రెవెన్యూ రికార్డు ల్లో భూ హక్కులను ధృవీకరించే ముఖ్య డాక్యుమెంట్ గా పరిగణిం చబడుతుందన్నారు. ఈనెల 11వ తేదీ నుండి ఈ కేవైసీ డ్రైవ్ నిర్వహించి ప్రక్రియ పూర్తి చేసి మార్చి 2 నుండి 9వ తేదీ లోపు ఖచ్చితత్వంతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల ను పంపిణీ చేయాలన్నారు భూమి యజమాని భౌతికం గా ఉండి ఆ భూమి అతని నియంత్రణలో ఉండాలన్నారు

భూమి కొనుగోలు లేదా బదిలీలకు సంబంధిం చిన అనుబంధ డాక్యు మెంట్లు లింక్ డాక్యుమెం ట్లు సక్రమంగా ఉండాల న్నారు సరిగ్గా ఉండాలి నీకేవైసీ పూర్తి చేసి రీసర్వే ప్రక్రియలో పాల్గొని మండల రెవెన్యూ అధికారికి దరఖాస్తు చేయాలన్నారు భూ రికార్డులు, మ్యూటే షన్ డాక్యుమెంట్లు, ఆధార్, ఫామ్ మీసేవ ద్వారా సమర్పించాల న్నారు.రీసర్వే పూర్తి చేసిన గ్రామాల్లో మాత్రమే కొత్త పాస్ పుస్తకాలు అందు బాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం రైతుల భూహక్కులను మరింత స్పష్టం చేయడానికిరాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైందన్నారు. రెవెన్యూ అధికారులతో



నిర్వహిం చిన సమీక్షలో నీకేవైసీ పూర్తి శాతం, పంపిణీ లక్ష్యాలు, గ్రామసభల ద్వారా ప్రక్రియ లపై చర్చించారు. రీసర్వే పూర్తి గ్రామాల్లో రాజముద్ర తో కూడిన కొత్త పాస్పు స్తకాలు 80% లక్ష్యంతో ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు పంపిణీ చేయాలని ఆదేశించారు . సాంకేతిక సమస్యలు త్వరగా పరిష్కరించి పారదర్శకత నిర్ధారించాలని సూచిం చారు. నీకేవైసీ పూర్తి చేసిన పట్టాదారులకు మాత్రమే పాస్పుస్తకాలు అందజే యాలన్నారు. గ్రామసభల్లో రైతుల హాజరు తప్పనిసర నీ ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయాలన్నారు

పంపిణీలో ఆలస్యం లేకుండా చూడాలన్నారు రోజువారీ నివేదికలు సమర్పించాలన్నారు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు సమగ్ర సమాచారంతో రైతులకు అందించడం జరుగుతుందన్నారు.

# కోనసీమ పరగయాట హబ్ గా దేవస్థానం భూములలో ప్రణాళికలు



- **టూరిజం కౌన్సిల్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం**
- **జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 2:** కోనసీమ ప్రాంతం ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరని ఆ దిశగా కోనసీమ టూరిజంప్లాన్‌లో హోటల్స్, రెసార్టులు, వాటర్ స్పోర్ట్స్ వంటి మౌలిక సదుపాయా ల అభివృద్ధి చేసేందుకు పెట్టుబడిదారులను ఆకర్షిం చడంలో పర్యాటక శాఖ కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. సోమవారం స్థానిక కలెక్ట రేట్ నందు టూరిజం కౌన్సిల్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం సభ్యులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించి పలు అభివృద్ధి, కార్యాచరణ ప్రణాళి కలు అంశాలపై సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోనసీమ టూరిజం ప్లాన్ లో పెట్టుబడిదారుల పాత్ర ఎంతో ముఖ్యమని,ఏపీ పాలసీ ప్రకారశీ అభివృద్ధికి కోనసీమ ప్రాంతం ఎంతో అనువైనదన్నారు. జిల్లాలో అయిదు ప్రధాన దేవాలయాలు టెంపుల్ టూరిజం ప్లానుకు ఫీజిబిలిటీ అధ్యయనాలు పూర్తి కాబడి ఈ నెలాఖరుకు డిపిఆర్లు సిద్ధమవు తాయన్నారు. పాసర్లపూడి గెస్ట్ హౌస్ నిర్వహణకు టెండర్లు పిలవాలన్నారు. హోమ్ ఇస్తే యాజమాన్యాలు డెవలపర్స్ తో అగ్రి మెంట్లు టూరిజం శాఖ మధ్యవర్తిత్వంతో కుదుర్చు కోవాలన్నారు కోనసీమ జిల్లాలో ఉన్న అన్ని లాకుల వద్ద డ్రాగన్ పడవల పోటీలు నిర్వ హించేందుకు గల అవకాశాలపై అధ్యయనం చేయాలని సూచించారు. ఇరిగేషన్ కాలువలు సమీపంలో ఉన్న కట్టడాలను గుర్తించి వాటి స్థితిగతుల నివేదిక రూపొందించి ఈ నెల 15వ తేదీలోగా సమ ర్పించాలన్నారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఉన్న భూ ములను పర్యాటక హబ్ గా తయారు చేసేం దుకు రాష్ట్ర ప్రభు త్వం పర్యాటక శాఖలతో ఒప్పందం కుదిరిచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. రాజోలు మండలం రామరాజులంక వద్ద 50 ఎకరాలు భూమికి మ్యాపులు జియో కోఆర్డినేట్స్ తో సహ వివరాలు సేకరించి సీసీ ఎల్ఏ కు ఏపీ టూరిజంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు నివేదిక సమర్పించి అభివృద్ధికి చర్యలు చేపడతా మన్నారు. టెంపుల్ టూరిజం బీచ్ టూరిజం లాకుల వద్ద డ్రాగన్ పడవల పోటీలు ప్రకృతి సౌందర్యం రమణీ యతను ఆస్వాదించేందుకు వీలుగా టూరిజం అభివృద్ధికి చేప ట్టాల్సిన చర్యలు గూర్చి సమీక్షిం చారు.కోనసీమ జిల్లా టూరిజం అభివృద్ధికి ఆల యాలు, బీచ్‌లు, డ్రాగన్ పడవల పోటీలు, ప్రకృతి సౌందర్యం ప్రధాన ఆకర్షణ నిలుస్తుంద నడం లో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. ఏకీ కృతంగా అభివృద్ధి చేస్తే జిల్లా ఆర్థిక, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. 93 కి.మీ. తీర ప్రాంతాన్ని ఇన్వెస్టర్లకు అందించి,శుభ్రత, భద్రత, పార్కింగ్ సదుపా యాలు ఏర్పాటు చేసి సుందెస్ వ్యూస్ ప్రమోట్ చేయాలన్నారు.డ్రాగన్ పడవల పోటీలు లొల్ల లాకులు, గోదావరి డెల్టా వద్ద సంక్రాంతి, గోదావరి ట్రోఫీ పోటీలను ఇంట ర్నేషనల్ లెవెల్‌కు మార్చి లైవ్ స్ట్రీమింగ్ చేయాలన్నారు. ఆహ్లా దకర ప్రకృతి సౌందర్యంతో పాటుగా గోదావరి బ్యాక్ వాటర్స్, మడ అడవులను విస్తృతంగా పెంచుతూ ప్రకృతి విప త్తులను తట్టుకునే దిశగా పటిష్ట మైన చర్యలను చేప ట్టాలన్నారు ఈ చర్యలతో కోనసీమ టూరిజం హబ్‌గా మారెందుకు అవకాశాలు వస్తాయన్నారు హోమ్ స్టేల ద్వారా పూర్వపు వారసత్వ సంస్కృతి సాంప్రదాయ అనుభూతిని పర్యాట కులకు అందించేందుకు జిల్లా వ్యా ప్తంగా 23 హోమ్ స్టేలను గుర్తిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, ఆర్డీవో పి శ్రీకర్, జిల్లా పర్యటకశాఖ అధికారి అన్వర్, జిల్లా అట వీశాఖ అధికారి ఎంవి ప్రసాద్ రావు, అయినవిల్లి ఈవో సత్య నారాయణ రాజు అప్పన్నపల్లి ఈవో రాంబాబు రెడ్డి తదిత రులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 7,8,9 తేదీలలో ఇర్రిపాకలో శివ కేశవుల క్షేత్రంలో కల్యాణోత్సవాలు




**గోడ పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**జగ్గంపేట ఫిబ్రవరి 2:** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలో ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేయించేసి ఉన్న శివ కేశవుల క్షేత్రంలో ఫిబ్రవరి 7వ తేదీ సాయంత్రం 6:00 నుండి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుమలలోని ఉత్సవమూర్తులను ఇక్కడికి తీసుకువచ్చి అక్కడి వేద పండితులతో శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నామని, ఫిబ్రవరి 8వ తేదీన అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో అన్నవరం సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రత మహోత్సవం, సాయంత్రం 6గంటల నుండి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని, ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రం 6:00 నుండి శ్రీశైలం శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాలకు టీటీడీ బోర్డు చైర్మన్ బీ ఆర్ నాయుడు, టీటీడీ జేఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఫిబ్రవరి 8వ తేదీ నిర్వహించే అన్నవరం సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతంలో పాల్గొనే భక్తులు ఫిబ్రవరి 4వ తేదీ నుండి జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లోను, ఇర్రిపాక శివకేశుల క్షేత్రంలోనూ, జగ్గంపేట నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జిల వద్ద పేరును నమోదు చేయించుకుంటే వారికి వ్రతం సంబంధించి అన్ని సామాన్లు సమకూర్చడం జరుగుతుందన్నారు. ఈ క్షేత్రానికి రవాణా సౌకర్యం అందుబాటులో లేని కారణంగా జగ్గంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మహిళా భక్తులను బట్టి బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ మూడు రోజులు ఇర్రిపాక శివకేశవ క్షేత్రంలో జరుగు ఈ కళ్యాణ మహోత్సవాలకు భక్తులందరూ విచ్చేసి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులు కావలసిందిగా ఎమ్మెల్యే కోరారు. అనంతరం కళ్యాణాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, కంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, పీల మహేష్, నండ్ల చిరంజీవి, వైభోగుల కొండబాబు యాదవ్, అన్నవరం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాము, మోరుకుర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

**-జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.**

**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 02:** ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు.సోమవారం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో విజ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శ్రీ శ్రీ శ్రీ సత్య సాయిబాబా వారి ట్రస్ట్,మన ఊరు మన గుడి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య సేవా శిబిరం ఏర్పాటు చేసారు ఈ కంటి వైద్య శిబిరాన్ని జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా ప్రారంభం చేసారు.

ఈ శిబిరంలో వేమగిరి పరమహంస నేత్రాలయం వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ శిభిరంలో 400 మంది వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లజోళ్ల పంపిణీ చేసారు. ఈ సందర్బంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఈ కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వారికి కృతజ్ఞతలు తెలియచేసారు ఆలాగే ప్రతి ఒక్కరూ కనీసం ఆరు మాసాలకు ఒక్కసారైనా కంటి పరీక్షలు,ఇతర ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో తామారాడ ఎంపీటీసీ గోకేడ రాజా,గంధం బాబీ, బండారు చక్రధర,పొడుగు నరసింహం, కాయల మణికంఠ,రేవూరి శ్రీను,గుంటముక్కల చిన్న, రాజా,దొడ్డి శ్రీనివాస్, గోకేడ రమణ, సియాదుల శ్రీను తదితరులు పాల్గొన్నారు




# ఉజ్వల యోజనతో మహిళల ఆరోగ్యానికి భరోసా.

**పెనికేరులో గ్యాస్ సిలిండర్లు పంపిణీ**




**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 02;** ఉజ్వల యోజన ద్వారా పేద కుటుంబాలకు స్వచ్ఛమైన వంట గ్యాస్ అందడం వల్ల మహిళల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర సంస్థల అధినేత ఈదర చిన్నబాబు, ఎంపీడీవో రాజు అన్నారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా సోమవారం ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ స్టవ్, నిండు సిలిండర్, రెగ్యులేటర్, పైపు, బాండ్లను వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీస్ ద్వారా వారి చేతుల మీదుగా ఆరుగురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉజ్వల యోజన పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఉచితంగా గ్యాస్ సిలిండర్ సహా అవసరమైన సామగ్రి అందించామని, ఈ పథకం వల్ల మహిళల ముఖాలలో సంతోషం వెల్లివిరుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల గ్యాస్ స్కీమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు గొడవర్తి సూర్య భాస్కరరావు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు గోపు గోపాలకృష్ణ, సొసైటీ అధ్యక్షులు మేకా రాంబాబు, కుడుపూడి కొండ, వాసంశెట్టి రమణ, కొమిశెట్టి రఘు, కొమ్ము నారాయుడు, గుత్తుల శ్రీకృష్ణ, లబ్ధిదారులు, హెచ్.పీ గ్యాస్ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రధానమంత్రిని మన రాష్ట్రానికి ఎమర్జెన్సీ పెట్టమని అడగండి.

- ప్రతిపక్షాన్ని మీ పదవి కాలం పూర్తయ్యే వరకు జైల్లో పెట్టడానికి ఉపయోగపడుతుంది.
- కాపు కులం మీ మీద ఎంతో కోపంగా ఉన్నా పవన్ కళ్యాణ్ మీద ప్రేమతో మీకు మద్దతు ఇవ్వడం జరిగింది.
- మీ పాలనలో కాపు కులాన్నే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు.
- కాపు కులాన్ని ఈ రాష్ట్రం నుండి వేరే రాష్ట్రానికి కట్టు బట్టలతో పంపించే కార్యక్రమం చేయండి.
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు నారా లోకేష్ కు ముద్రగడ ఘాటు లేఖ



**కిర్లంపూడి,పెన్ పవర్, ఫిబ్రవరి 2:** ఈ మధ్య గాడి తప్పిన మీ రాక్షస పాలనలో దహనకాండ చూస్తుంటే చాలా దుర్మార్గంగా కనిపిస్తుంది. ప్రధానమంత్రిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎమర్జెన్సీ పెట్టమని అడగండి. దీంతో మీ పదవీకాలం పూర్తయ్యే వరకు ప్రతిపక్షాన్ని జైల్లో పెట్టడానికి ఉపయోగపడుతుందని నా బలమైన అభిప్రాయం అని మాజీ మంత్రి,రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి లోకేష్ కు సోమవారం ఘాటుగా లేఖ రాశారు. మాజీ మంత్రులు విడదల రజిని, అంబటి రాంబాబు,జోగి రమేష్ లను ఘోరాతి ఘోరంగా అవమానించడం ఎంతవరకు న్యాయమని, దేశంలో ఏ రాష్ట్రంలో అయినా మీలాంటి పరిపాలన ఉందా అని చంద్రబాబును ముద్రగడ ప్రశ్నించారు. తిరుపతి లడ్డులో నెయ్యిలో కల్తీ జరగలేదని సిబిఐ రిపోర్టు ఇవ్వడంతో మీరు చెప్పింది అబద్ధమని తేలిపోవడం వల్ల ఒక అబద్ధాన్ని కప్పిపుచ్చుకోవడానికి మీరు పడుతున్న పాట్లు అంతా ఇంతా కాదన్నారు. సిబిఐ రిపోర్టు వచ్చిన తర్వాత అయినా సరే మీరు చెప్పింది పొరపాటు అయిందని మీరు చెప్పిఉంటే చాలా బాగుండేదని, మీ గౌరవం ఎంతో పెరిగేదని చంద్రబాబును ఉద్దేశించి అన్నారు. తమరి పరిపాలనలో ఎంతసేపు కాపు కులాన్నే ఎందుకు టార్గెట్ చేస్తున్నారని చంద్రబాబును ప్రశ్నించారు. గతంలో నా కుటుంబాన్ని,ఈరోజు అంబటి రాంబాబు కుటుంబాన్ని అవమానాలకు గురిచేసారు. చేస్తున్నారు. ఇది ఎంతవరకు సబబు అని ముద్రగడ చంద్రబాబును ప్రశ్నించారు. గతంలో ఈ మీకు అధికారం రావడం కోసం ఈ కులానికి బీసీ రిజర్వేషన్లు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాపు కులాన్ని మోసం చేసిన ఘనత మీది కాదా అన్నారు. కాపు కులం మీ మీద ఎంతో కోపంగా ఉన్నప్పటికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీద ఉన్న ప్రేమతో మీకు మద్దతు ఇవ్వడం జరిగిందని నా అభిప్రాయమన్నారు.పవన్ కళ్యాణ్ మద్దత్తు ఇవ్వడం వల్లే మీరు జైలులో ఉన్నప్పుడు డీలా పడిపోయిన మీ కార్యకర్తలు రోడ్డుమీదకు వచ్చిన సంగతీ, ఈరోజు మీరు అధికారంలోకి వచ్చిన సంగతి నిజం కాదా అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ముద్రగడ ప్రశ్నించారు. అయినప్పటికీ ఈ కులం మీద మీరు ఎప్పుడూ రగిలిపోతూనే ఉన్నారు. దయచేసి కాపు కులాన్ని ఈ రాష్ట్రం నుండి వేరే రాష్ట్రానికి కట్టుబట్టలతో పంపించే కార్యక్రమం చేయండని లేఖలో పేర్కొన్నారు.

## టిడిపి రావులపాలెం మండల పార్టీ సమావేశం



**రావులపాలెం, పెన్ పవర్ ఫిబ్రవరి 2:** టీడీపీ రావులపాలెం మండల పార్టీ సోమవారం ముమ్మిడి వరప్పాడు, గోపాలపురం గ్రామాల్లో సమావేశం నిర్వహించింది. సమావేశానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశానుసారంగాముమ్మిడివరప్పాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు అడపా పార్థ సారథి, గోపాలపురం అధికార నాగేశ్వరరావు (నాగు) అధ్యక్షతన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.
సభ్యులు ఎన్డీఏ కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసించారు. పలు సమస్యలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కనుగొనాలని సూచించారు.సభలో తెలంగాణ మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై తీవ్ర ఖండన వ్యక్తం చేసి, అంబటిలాంటి వ్యక్తులను రాజకీయాల నుంచి బహిష్కరించాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో ఇటీవల అనారోగ్యం కారణంగా స్వర్గస్థులైన బూత్ కన్వీనర్లు మైగాపుల బాబ్జీ, పులిదిండి భీమరాజు వారి ఆత్మకు శాంతి చేకూర్చేందుకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.
ఈ సమావేశంలో గుత్తుల రాంబాబు, జక్కంపూడి బాలాజీ, కాసా సాగర్, మాసాబత్తుల ఆనందరావు, మైగాపుల గురవయ్య నాయుడు, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజవరం, బొబ్బర్లంక గ్రామాలలో కోతుల బెడద



**గ్రామ సమస్యల పై పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం**

**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 2:** టీడీపీ చేపట్టిన గ్రామ సభలలో భాగంగా సోమవారం మండల పార్టీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణ రాజు ఆధ్వర్యంలో రాజవరం, బొబ్బర్లంక గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామస్థులతో నేరుగా సమావేశమై వారి సమస్యలు, అవసరాలు తెలుసుకునే లక్ష్యంతో ఈ సభలు నిర్వహించారు.రాజవరం గ్రామంలో జరిగిన గ్రామ సభలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రోడ్లు, త్రాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల మెరుగుదలపై గ్రామస్తులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. గ్రామ అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తగిన చర్యలు తీసుకుంటామని మండల పార్టీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణ రాజు హామీ ఇచ్చారు. అనంతరం బొబ్బర్లంక గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న కోతుల బెడదపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కోతుల కారణంగా పంటలు నష్టపోతున్నాయని, ఇళ్లలోకి కూడా ప్రవేశించి ఇబ్బందులు కలిగిస్తున్నాయని గ్రామ సభ్యులు తెలిపారు. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని నాయకులు భరోసా ఇచ్చారు.గ్రామస్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకు సాగడమే గ్రామ సభల ఉద్దేశమని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని సభలను విజయవంతం చేశారు.

## కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**విదసం రాష్ట్ర కో కన్వీనర్ తిరుపతిరావు డిమాండ్**




**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 2:** కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం ఎస్సీల రద్దయిన సంక్షేమ పథకాలు పునరుద్ధరణ కు, 50 ఏళ్లకే పింఛను, డి బి టి, ఇతర పద్దుల్లో ఎస్సీల వాటా నిధులకు రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ సబ్ ప్లాన్ కు కనీసం 40 వేల కోట్లు కేటాయించాలని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కో - కన్వీనర్ రేవు తిరుపతి రావు డిమాండు చేసారు. రానున్న రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులపై సబ్ ప్లాన్ వాటాదారులు ఆయన ఎస్సీ ఎస్టీ లతో ప్రభుత్వం సంప్రదించి పథకాల సక్రమ అమలుకు అవసరమైన నిధులు కేటాయిం చాలని విదసం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ధర్మాల సందర్భంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరు కార్యాలయం అమలాపురం లో జరిగిన ధర్నాను ఉద్దేశించి తిరుపతి రావు మాట్లాడారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు రద్దు చేసిందని కూటమి వస్తె రద్దయిన పథకాల పునరుద్ధరిస్తామని , ఎస్సీ ఎస్టీ లకు 50 ఏళ్లకే సామాజిక పింఛను అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు..సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది బడ్జెట్ లో సబ్ ప్లాన్ కు 20 వేల కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం ఆ నిధులను జగన్ సర్కారు మాదిరిగానే సామాజిక పింఛన్లు, అమ్మ ఒడి వంటి (డి బి టి) కి సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా 9 వేల కోట్లు, ఇతర శాఖలకు సబ్ ప్లాన్ నిధుల నుండే 11 వేల కోట్లు కేటాయించింది తప్ప ఎస్సీ కార్పొరేషన్ నుండి రుణాలు కూడా ఇవ్వలేదన్నారు. గత ఏడాది కేటాయించిన 20 వేల కోట్లుకు అదనంగా మరో 20 వేల కోట్లు చేర్చి మొత్తం సబ్ ప్లాన్ బడ్జెట్ 40 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొంకి రాజామణి విదసం నాయకులు శెట్టి బత్తుల తులసి దుర్గారావు మంద సత్యనారాయణ బూసి రాంబాబు, అమల దాసు బాబురావు, గిడ్ల వెంకటేశ్వర రావు, గుబ్బల శ్రీనివాసరావు, వి రామ క్రిష్ణ మెండి దేవిడ్ అంబేద్కర్ సాపే రమేష్ దాసరి బై లక్ష్మి జిల్లెల్ల పుష్ప, వి. సతీష్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవోల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక...

- అధ్యక్షురాలిగా స్వర్ణలత..
- ఉపాధ్యక్షునిగా నాగ సుధా కొండ..




**అమలాపురం. అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 2:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్జీవోస్ స్వచ్ఛంద సంస్థల సమావేశం అమలాపురం కాటన్ అతిథి గృహంలో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి దేవరపల్లి శాంతికుమార్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని 65 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్జీవోల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్జీవోల అధ్యక్షురాలుగా కుంచే స్వర్ణలత (స్నేహిత స్వచ్ఛంద స్వచ్ఛంద సంస్థ, అమలాపురం) ఉపాధ్యక్షులుగా యర్రమిల్లి నాగ సుధా కొండలరావు (ఆజాద్ ఫౌండేషన్, అమలాపురం) ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి శాంతికుమార్ (మరియమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ, అమలాపురం) జనరల్ సెక్రటరీగా పాలగుమ్మి వెంకట కృష్ణ (రావి ఫౌండేషన్, అయినవిల్లి) కోశాధికారిగా పొలమూరి శ్రీ మౌన, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పుణ్యమంతుల రజిని (మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్, భట్నవిల్లి ) విప్పర్తి హరీష్ (ఆపద్బాంధవన్ ఫౌండేషన్, పి. గన్నవరం) మారే సుబ్బయ్యమ్మ (ప్రతిభావంతుల కలయిక రావులపాలెం), గోడపాటి శ్రీను(జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ )లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లా చారిటబుల్ ట్రస్ట్ అధినేత నల్లా పవన్ మాట్లాడుతూ జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన తెలియజేశారు. నూతన కార్యవర్గం జిల్లాలోని అన్ని సేవా కార్యక్రమాలకు, అధికార కార్యక్రమాలకు స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయడం, అదేవిధంగా సేవా భావంతో ముందుకు వెళుతున్నటువంటి స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అరుదైన సత్కారం.

- ఎంఇఓ-2 మక్కా చిన్నారావు.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి2:** ఎంఈఓ టి జోసెఫ్ ఉత్తమ సేవలకు అరుదైన సత్కారమని ఎంఈఓ 2 మక్కా చిన్నారావు తదితరులు అన్నారు.
గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా విద్యాశాఖలో ఆయన అందించిన ఉత్తమ సేవలకు జిల్లా స్థాయి అవార్డు పొందిన నేపథ్యంలో కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.మండల విద్యాశాఖ అధికారి 2 మక్కా చిన్నారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డిప్యూటీ ఎంపీడీవో సత్యప్రసాద్ వీరవరం హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ తదితరులు హాజరై ఎంఈఓ టి జోసెఫ్ సేవలను కొనియాడారు. నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమన్నారు.ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అకుంఠిత దీక్షతో కష్టపడే వ్యక్తిగా మన జోసఫ్ జిల్లాస్థాయిలోనే అత్యుత్తమ గౌరవాన్ని పొందారని తెలియజేశారు. కొందరికి అవార్డులు వన్నె తెస్తాయి కానీ ఈ అవార్డుకే వన్నే తెచ్చిన వ్యక్తి మన జోసఫ్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది, మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మహిళా ఉపాధ్యాయులు, యుటిఎఫ్, ఎస్టీయూ కిర్లంపూడి మండల శాఖల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామయ్య కోడు మంచినీటి చెరువుకి రక్షణ పెన్సింగ్ ఏర్పాటు చేయాలి



అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 2: మాచవరం గ్రామ పంచాయతీ పరిధీ లో కామయ్యాకోడు మంచినీటి పథకంలో నిర్మించిన మంచినీటి చెరువుకు స ప్రారంభించినా ఇప్పటి వరకు రక్షణ గోడ, రక్షణ పెన్సింగ్ లేదని . ఈ చెరువు నేలకు సమంతరంగా ఉన్నది. అందువలన ఈ చెరువులో ప్రమాదవశాత్తు పడి ఇప్పటివరకు ముగ్గురు మరణించారని . ఈ చెరువు నేలకు సమాంతరంగా ఉండటం వలన వర్షపు నీటితో పాటు మానవుల మల మూత్రాలు , జంతువుల మల మూత్రాలు ఈ మంచినిటీ చెరువులో కలుస్తున్నాయి. అంతే కాకుండా పిల్లలు డైపర్ లు, మద్యం సీసాలు ఈ చెరువు గట్టుపైన, చెరువు లోను పడుతున్నాయి. నిబంధనలకు విరుద్ధం గా మంచినిటీ చెరువును నిర్మించిన సంబంధిత వ్యక్తులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోని. మరెవ్వరు ఈ మంచినీటి చెరువులో పడి ప్రాణాలు పోగొట్టుకోకుండా ప్రభుత్వం వెంటనే ఈ చెరువుకు గట్టు ఎత్తు చేసి రక్షణ గోడ లేదా రక్షణ పెన్సింగ్ ఏర్పాటు చేయించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లి వెంకటరమణ, అదుర్తి నారాయమూర్తిలు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో అంద చేసారు.

# భారతీయ జనతా యువమోర్చ జోనల్ ఇంచార్జి గా కొండేటి ఈశ్వర్ గౌడ్



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 3:** భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కమిటీలో అమలాపురానికి చెందిన కొండేటి ఈశ్వర్ గౌడ్ కు స్థానం దక్కింది. భారతీయ జనతా యువమోర్చ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి విడుదల చేసిన ప్రకటించారు. మచిలీపట్నం, ఏలూరు, నర్సాపురం, కోనసీమ, రాజమండ్రి, కాకినాడ జిల్లాలను సమన్వయం చేస్తూ ఉన్న గోదావరి జోన్ యొక్క జోనల్ ఇంచార్జి గా వారిని నియమించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ కి, యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి కి , అదే విధంగా రాష్ట్ర అది నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గోదావరి జిల్లాలో పార్టీని మరింత ముందుకు తీసుకుని వెళ్లెందుకు తన మీద రాష్ట్ర నాయకత్వం పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చడానికి ప్రయత్నం చేసి రాబోయే రోజుల్లో పార్టి వైపు అనేకమంది యువతను ఆకర్షించేలా కార్యక్రమాలు నిర్వహిస్థామన్నారు.

# బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గా గనిశెట్టి అరవింద్



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 2:**బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ యువ నేత గనిశెట్టి అరవింద్ నియమితులయ్యారు. ఈ మేరకు యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.సునీల్ రెడ్డి తనను నియమించినట్లు ఉత్తర్వులు విడుదల చేశారని అరవింద్ అన్నారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను నియమించినందుకు కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, సంఘటన మంత్రి మధుకర్ జి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అరవింద్ ను పలువురు జాతీయ, రాష్ట్ర, జిల్లా నేతలు, కూటమి నేతలు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మీ రాజకీయ లబ్ది కోసం తిరుపతి లడ్డూ ప్రసాదం పవిత్రతను తగ్గించవద్దు.

- **జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర హితవు**




కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 02: మీ రాజకీయ లబ్ధి కోసం తిరుపతి లడ్డూ ప్రసాదం పవిత్రతను తగ్గించవద్దని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర హితవు పలికారు. కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో ఆవు నెయ్యి బదులుగా విషపూరితమైన రసాయనాలు, టాయిలెట్ క్లీన్ చేసే యాసిడ్లు ఉపయోగించారని నాకు ఒక సైంటిస్ట్ ఫోన్ చేసి చెప్పారని నిన్న కాకినాడలో జరిగిన జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకార సభలో స్వామివారి లడ్డు పవిత్రతను తగ్గించే విధంగా, భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా అపరాధపు మాటలు మాట్లాడి క్షమించరాని అపచారం చేశారని తప్పుడు మాటలకు ప్రాయశ్చిత్తంగా పాప ప్రక్షాళన చేసుకునే విధంగా నెహ్రూ ఆలోచించాలని పాటంశెట్టి సూర్యచంద్ర సూచించారు. నెయ్యిలో కల్తీ జరిగిందని లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు వాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత సంవత్సరం క్రితం చేసిన వ్యాఖ్యలతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది స్వామి వారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు.సిట్ విచారణలో జంతు కొవ్వు కలవలేదని నివేదిక రావడంతో జరిగిన పొరపాట్లు అంగీకరించాల్సింది పోయి పుండు మీద కారం చల్లినట్టుగా జంతు కొవ్వు కాదు విషపూరితమైన రసాయనాలు, టాయిలెట్ క్లీనింగ్ లో ఉపయోగించే యాసిడ్లు కలిపారని చెప్పి నెహ్రూ గారు తీవ్ర అపచారం చేశారన్నారు. గత 2014 -19 కాలంలో కూడా అదే నెయ్యి అదే రేట్లకు కొనుగోలు జరిగిందని మేము తప్పు చేస్తే మీరు కూడా తప్పు చేసినట్లే అని వైసిపి ఆరోపిస్తుందని, ఒకరి మీద ఒకరు వైఎస్ఆర్ పార్టీ, కూటమి పార్టీలు బురద జల్లుకుంటూ రాజకీయ లబ్ధి కోసం తిరుమల లడ్డు పవిత్రతను దెబ్బతీసే విధంగా భక్తుల మనోభావాలను కించపరిచే విధంగా గత సంవత్సర కాలంగా స్వామివారి లడ్డు ప్రసాదం చుట్టూ రాజకీయాలు చేస్తున్నారన్నారు. సీట్ విచారణలో వచ్చిన నివేదికను బట్టి తప్పు జరిగితే దోషులను కఠినంగా శిక్షించాల్సిన ప్రభుత్వం నేటి వరకు ఎందుకు బాధ్యులను శిక్షించి జైలుకు పంపలేదని ప్రభుత్వాన్ని సూర్యచంద్ర ప్రశ్నించారు. తప్పు జరిగి ఉంటే దోషులను శిక్షించి భవిష్యత్తులో ఇటువంటి తప్పు జరగకుండా చూడాల్సిన బాధ్యత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద, తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ మీద ఉన్నదని సూర్యచంద్ర తెలిపారు. జరిగిన పొరపాట్లను ప్రక్షాళన చేసి స్వామివారికి స్వచ్ఛమైన ఆవు నెయ్యి సరఫరా జరిగే విధంగా ఏర్పాటు చేయాల్సిన పాలకులు శాశ్వత పరిష్కారానికి తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా అన్ని గ్రామాలలో గోశాలలు ఏర్పాటు చేసి తద్వారా వచ్చే ఆవు నెయ్యి తిరుమల లడ్డూ ప్రసాదానికి పంపించేలా, గోమయం గోమూత్రం ద్వారా ప్రతి గ్రామంలోనూ గో ఆధారిత వ్యవసాయం ప్రోత్సహించేలాగా మన జగ్గంపేట నియోజకవర్గం నుండి ఈ బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని జ్యోతుల నెహ్రూకు పాటంశెట్టి సూర్యచంద్ర విజ్ఞప్తి చేశారులి

## ప్రజా ఫిర్యాదులకు నూరుశాతం పరిష్కారాలు ఇవ్వాలి






**జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 02:**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాల్లో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నూరుశాతం సంతృప్తి కరమైన పరిష్కారాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్,రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌తో పాటు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్.శ్రీధర్,సీపీవో పీ.త్రినాథ్, డీపీవో బాలామణి,ఐసీడీఎస్ పీడీ సీహెచ్.లక్ష్మి తదితరులు హాజరయ్యారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం సమగ్ర విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.బియ్యం కార్డు మంజూరు,కార్డులలో పేర్ల మార్పులు --చేర్పులు,పింఛన్లు,ఉద్యోగ ఉపాధి అవకాశాలు,ఆక్రమణల తొలగింపు, డ్రైన్లు--కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 554 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. రీ--ఓపెన్ అయ్యే అర్జీల పట్ల అప్రమత్తంగా వ్యవహరించి ప్రత్యేక దృష్టితో పరిశీలించాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల్లో నమోదయ్యే అర్జీలకు నూరు శాతం సంతృప్తికరమైన పరిష్కారాలు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం పీజీఆర్ఎస్‌లో భాగంగా రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయి అధికారులు ప్రజలకు త్వరితగతిన పరిష్కారాలు అందించాలని ఆదేశించారు.రెవెన్యూ క్లినిక్‌కు 86 అర్జీలురెవెన్యూ అంశాల పరిష్కారం నిమిత్తం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావుతో పాటు కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్. మల్లి బాబు, కె. శ్రీరమణి, కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి. రత్నమణి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రీ--సర్వే, భూముల వివరాల ఆన్‌లైన్ నమోదు, 22--ఏలోని భూములు, సర్వే నంబర్లు తదితర అంశాలపై మొత్తం 86 అర్జీలు అందాయని డీఆర్వో తెలిపారు. అనంతరం రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు,మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ ,పెన్ పవర్ ఫిబ్రవరి 2:**ముస్సోరిలో సుమారు నెలరోజుల పాటు జరిగిన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్‌గా షణ్మోహన్ విధుల్లో చేరారు.ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.విధుల్లో చేరే ముందు పిఠాపురం పాదగయ క్షేత్రంలోని కుక్కుటేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ దర్శించుకున్నారు.

# మరణించిన మహిళ కుటుంబానికి ‘సత్యం వాసంశెట్టి ఫౌండేషన్’ అండ



**రామచంద్రపురం/కె. గంగవరం, పెన్ పవర్,ఫిబ్రవరి 2:**క్యాన్సర్ వ్యాధితో అకాల మరణం చెందిన ఒక మహిళ కుటుంబానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం అండగా నిలిచి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఆమె పెద్ద కార్యానికి అయ్యే మొత్తం ఖర్చులు ఫౌండేషన్ తరపున భరిస్తామని హామీ ఇచ్చి కుటుంబ సభ్యులకు ధైర్యం, భరోసా కల్పించారు.వివరాల్లోకి వెళ్తే.. కె. గంగవరం మండలం కుందూరు గ్రామానికి చెందిన కాగాడ బుజ్జమ్మ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. చిన్న వయసులోనే భర్త వదిలివెళ్లడంతో, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే బుజ్జమ్మ కష్టపడి పిల్లలను పెంచుతూ జీవనం సాగించారు. గత రెండేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆమె ఆరోగ్యం క్షీణించి సోమవారం తుదిశ్వాస విడిచారు.ఈ నిరుపేద కుటుంబ పరిస్థితిని స్థానిక నాయకులు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన తక్షణ సాయంగా రూ.10 వేలు అందించారు. అలాగే పెద్ద కార్యం రోజున అయ్యే ఖర్చులను ఫౌండేషన్ భరిస్తుందని ప్రకటించారు.

నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌కు బుజ్జమ్మ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు,కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ ఆస్థులు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 2:** మండల పరిధి యర్రవరం గ్రామంలో ప్రభుత్వ ఆస్థులు ఆక్రమణలకు గురవుతున్నాయి. సి పి ఎఫ్ ఎదురుగా ఉన్న 366 వ సర్వే నంబర్‌లోని చరిత్రాత్మక కొండపై గత రెండు రోజులుగా రేయింబవళ్ళు అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. సుమారు 42 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కొండ పురావస్తు శాఖ నియంత్రణలో ఉండగా, ఎలాంటి అనుమతులు లేకుండానే కొండను తవ్వి స్థలాన్ని అక్రమిస్తున్నారు.అదే సమయంలో, కొండకు అనుకుని ఉన్న 392వ సర్వే నంబర్‌లోని సుమారు 10 ఎకరాల భూమిని చదును చేసి, భవిష్యత్తులో కొండకు సంబంధించిన భూమిని ఆక్రమించాలనే ఉద్దేశ్యంతో ఆక్రమణదారులు ముందుకు వెళ్తున్నారని స్థానికుల సమాచారం. ఈ అక్రమ కార్యకలాపాలు బహిరంగంగా జరుగుతున్న ప్పటికీ, రెవెన్యూ, పురావస్తు తదితర శాఖల అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు విమర్శిస్తున్నారు.చారిత్రక విలువలున్న ఈ కొండను తక్షణమే రక్షించి, అక్రమ తవ్వకాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు. .

# కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మెప్మా పీడీగా కనకరాజు బాధ్యతలు




**కాకినాడ ,పెన్ పవర్, ఫిబ్రవరి 2:**తూర్పుగోదావరి జిల్లా మెప్మా పీడీగా పనిచేస్తున్న టీ. కనకరాజు సోమవారం కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మెప్మా పీడీగా బాధ్యతలు స్వీకరించారు.

అనంతరం ఆయన కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# రూ.21 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**రామచంద్రపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 2:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం పరిధిలోని ద్రాక్షారామం గ్రామంలో రూ.9.50 లక్షల వ్యయంతో రెండు సీసీ రోడ్లు, అన్నయ్యపేట గ్రామంలో రూ.11.50 లక్షలతో ఒక సీసీ రోడ్డు నిర్మాణానికి కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం శంకుస్థాపన చేశారు.మొత్తం రూ.21 లక్షలతో చేపడుతున్న ఈ రోడ్ల నిర్మాణ పనులు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత మెరుగు పరుస్తాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషితో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే ప్రధాన లక్ష్యమని, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రజల రోజువారీ జీవనం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సుభాష్‌కు, కూటమి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, పంచాయతీ రాజ్ డీఈ శ్రీనివాస్,ఏఈ యేసు రత్నం, రామచంద్రపురం రూరల్ మండలం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు,టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, పీఏసీఎస్ అధ్యక్షులు ముప్పనపల్లి గణేష్,టేకుమూడి సత్యనారాయణ,ఎంపీటీసీలు,కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి



## మెర్లపాలెంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సమావేశం





**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి2:**కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పొలిట్ బ్యూరో సభ్యులు, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడారు. ఈ నెల 25వ తేదీన అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించనున్న మాదిగ విజయోత్సవ సభతో పాటు మాదిగల రాజకీయ భవిష్యత్తుపై జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఇఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామ విఆర్ఓగా పదవీ విరమణ చేసిన యార్లగడ్డ ఏలియా ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ సత్తిబాబు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ, ఎంఇఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడెల్లి సురేష్ మాదిగతో పాటు వివిధ మండలాలు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి తెప్పోత్సవం ఘనంగా నిర్వహణ





**రామచంద్రపురం/ద్రాక్షారామం, పెన్ పవర్, ఫిబ్రవరి 2:** సోమవారం సాయంత్రం 6:30 గంటలకు మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామివారు హంస వాహనంపై సప్త గోదావరి నదిలో విహరించి భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా శ్రీ స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమం భక్తుల మధ్య ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్ర మానికి వేగాయమ్మపేట జమీందార్ సుందర్ రత్నాకర్ గారు విచ్చేయగా, ఆలయ సహాయక కమిషనర్ దుర్గ భవాని గారు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, భద్రత చర్యలను సీఐ వెంకటనారాయణ, ద్రాక్షారామం ఎస్సై లక్ష్మణ్, నాగేశ్వరావు ఆధ్వర్యంలో పోలీసులు సమర్థంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.

## రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 అమలు -- డీఎస్పీ బి. రఘువీర్

**రామచంద్రపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 2:**రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్‌ను 01-02-2026 నుంచి 28-02-2026 వరకు అమలు చేస్తున్నట్లు డీఎస్పీ బి. రఘువీర్ తెలిపారు.ఈ ఆదేశాలు రామచంద్ర పురం,ద్రాక్షారామం,పామర్రు పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలకు వర్తిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు ముందస్తు అనుమతి లేకుండా సభలు,సమావేశాలు,ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించ దలచిన వారు తప్పనిసరిగా రామచంద్రపురం పోలీసు సబ్ డివిజన్ ఎస్‌డీపీవో కార్యాలయం నుంచి ముందుగా అనుమతి పొందాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా తీసుకుంటున్న ఈ చర్యలకు ప్రజలు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవంలో పాల్గొన్న ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 2:**ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల విద్యార్థులు కోరింగ అభయారణ్యంలో ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నట్లు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి. ఈ. వి. ఎల్. నాయుడు తెలిపారు. "చిత్తడి నేలలు మరియు సాంప్రదాయ జ్ఞానం: సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకోవడం" అనే ధ్యేయంతో సాగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎఫ్ఓ ఎన్. రామచంద్రరావు (ఐఎఫ్ఎస్) మాట్లాడుతూ చిత్తడి నేలల్లో పెరిగే మడ అడవులను సంరక్షించు కోవాల్సిన అవసరాన్ని వివరించారు. మంచినీటి, ఉప్పునీటి చిత్తడి నేలలు, ఉప్పునీటి కయ్యల ప్రాధాన్యతను తెలియజేశారు. మడ అడవులు కాకినాడను ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు పర్యావరణహిత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ "ఆర్.ఆర్.ఆర్" (రెడ్యూస్, రీయూస్, రీసైకిల్) పై దృష్టి సారించాలని సూచించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. చిత్తడి నేలల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.అనంతరం విద్యార్థులు కోరింగ అభయారణ్యంలో పర్యటించి మడ అడవులు, వాటి వైవిధ్యాన్ని సమీపంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి. అశ్విని, సెక్షన్ ఆఫీసర్ నాగార్జున, బీట్ ఆఫీసర్లు మహేష్, ధనుంజయ్, రీసెర్చ్ సైంటిస్ట్ డి. మహేష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తమ విద్యార్థులకు అవకాశం కల్పించినందుకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి. తేజేశ్వరరావు అటవీ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.చిత్తడి నేలల దినోత్సవ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ అభినందించారు.

## అంబటి, జోగు రమేష్ దిష్టిబొమ్మల దగ్ధం -- పామర్రు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**కె. గంగవరం/ రామచంద్రపురం,పెన్ పవర్,ఫిబ్రవరి 2:**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కె. గంగవరం మండలంలోని కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం గంగవరం మెయిన్ రోడ్‌లో అంబటి రాంబాబు, జోగు రమేష్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.అనంతరం పామర్రు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, అంబటిపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ రాజకీయ విమర్శలు చేయవచ్చుగానీ వ్యక్తిగత దూషణలు సహించబోమని హెచ్చరించారు. ముఖ్య మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు తగవని పేర్కొంటూ, అంబటి రాంబాబును శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, జనసేన అధ్యక్షులు సిర్రా రాజ్‌కుమార్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్ తదితర కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## తయారు చేయని పొగాకు పన్ను లేదు రైతులకు ఊరట



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 2**
కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈనెల 1 న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం తయారు చేయని పొగాకు పై పన్ను లేదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సవరణ చేసిన పన్ను విధానం ప్రకారం బ్రాండ్ పేరు లేకుండా, రిటైల్ విక్రయానికి ప్యాక్ చేయని పొగాకుపై ఎక్సైజ్ డ్యూటీ పన్ను లేకుండా నిర్ణయించారు. పొగాకు రైతాంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రైతుల బృందంతో కలిసి ఇటీవల రాజమండ్రి ఎంపీ పురందరేశ్వరి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి, లేఖ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లిన సంగతిని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈ సవరణ రైతులకు ఉపశమనం కలిగించే దిశగా నిర్ణయమని తాను భావిస్తున్నానని.
ఎంపీ పురందరేశ్వరితెలిపారు.
రైతు అనుకూల దృక్పథంతో ఈ కీలక నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి,ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ కి ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు.
ఈ సడలింపు వల్ల పొగాకు రైతులకు ఊరట లభించడంతో పాటు, వ్యవసాయ రంగానికి మరింత బలాన్ని అందిస్తుందన్నారు

## కాకినాడ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈగా ఐ. సూర్యకళ బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ పెన్ పవర్, ఫిబ్రవరి 2:**విశాఖపట్నం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈగా పనిచేస్తూ పదోన్నతి పొందిన ఐ.సూర్యకళ సోమవారం కాకినాడ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈగా నియమితు లై కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఆమె కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రభుత్వ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి.


జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సంతోష్ కుమార్.




**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 02;**వెలుగు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం ఉంటుందని ఏ జడ్ కంపెనీ ప్రాజెక్టు జిల్లా కోఆర్డినేటర్ సంతోష్ కుమార్ అన్నారు. చిన్న తరహా పరిశ్రమలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటును అందిస్తున్న పిఎంఎఫ్ఎంఈ, పిఎంఈజిపి పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు. మండల సమాఖ్య కార్యాలయం లో సోమవారం ఏ జడ్ క్వాలిటీ డెవలప్మెంట్ కంపెనీ సిఈఓ కాళ్ళ జగపతి, జిల్లా ఇండస్ట్రియల్ జిఎం అరుణ ఆదేశాల మేరకు జీరో ఎఫెక్ట్ జీరో సర్టిఫికెట్ కోసం లబ్ధిదారులకు అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ కొబ్బరి ఆధారిత కోయిర్ పరిశ్రమ, పేపర్ ప్లేట్, జ్యూట్ బ్యాగ్స్ తయారు పరిశ్రమ, గార్మెంట్స్ ఇలా చిన్న తరహా పరిశ్రమలకు సబ్సిడీ రుణ సదుపాయం అందించడంలో సహకరిస్తాం అన్నారు. మండలంలో లబ్ధిదారులు అందరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వి.ఎన్.సత్తిబాబు, సీసీలు మంగిన జయంతి, పడాల నాగవనజ, చిత్రాడ వెంకట ధనలక్ష్మి, అకౌంటెంట్ కుమార్, వివోఏ లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రేషన్ షాపులు సీజ్

★ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు



**ఆలమూరు,పెన్ పవర్, ఫిబ్రవరి 02;**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మండల కేంద్రమైన ఆలమూరులో సోమవారం సాయంకాలం జరిపిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ దాడుల్లో రెండు షాపులు సీజ్ జరిగింది. ఇంచార్జి ఎంఎస్ఓ పి.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రాజమహేంద్రవరం విజిలెన్స్ శాఖకు చెందిన సీఐ ఐ.గోపాలకృష్ణ నేతృత్వంలో అధికారులు బృందం గ్రామంలో పర్యటించి 2, 29 రేషన్ షాపులను తనిఖీలు జరిపింది. 2వ నంబర్ షాపులో 27 కేజీల బియ్యం తక్కువగా ఉండటంతో పాటు అర కేజీ బరువు కలిగిన తొమ్మిది పంచదార ప్యాకెట్లు అధికంగా ఉన్నాయి. అలాగే 29 నెంబర్ షాపులో 24 కేజీల బియ్యం తక్కువగా ఉండటంతో పాటు అరకేజీ బరువు కలిగిన ఆరు ప్యాకెట్లు ఎక్కువగా. ఉన్నాయి. దీంతో విజిలెన్స్ అధికారులు ఆయా రేషన్ షాపులపై 6ఏ కేసును నమోదు చేశారు. అయితే చిల్లర సమస్య వల్ల పంచదార, తరుగు వల్ల బియ్యంలో వ్యత్యాసం ఉన్నట్లు డీలర్లు చెబుతున్నారు. విజిలెన్స్ అధికారులు గోపాలకృష్ణ, విజయకుమార్, గ్రామ రెవెన్యూ అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ కప్ టాప్ స్కోరర్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ రెండూ అతడికే: ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్




**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ఈ మెగా టోర్నీని భారత్, శ్రీలంకలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ చరిత్రలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ చోటు చేసుకుంది . టోర్నమెంట్ లో భాగంగా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న పాకిస్తాన్- నెదర్లాండ్ మధ్య జరగుతుంది. వరల్డ్ కప్ కు కేవలం నాలుగు రోజులు మాత్రమే ఉండడంతో క్రికెట్ ఫ్యాన్స్ ఈ మెగా టోర్నీ కోసం ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. సొంతగడ్డపై జరగనుండడంతో టీమిండియా ఈ టోర్నీలో టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. టోర్నీకి ముందు ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ 2026 టీ20 వరల్డ్ కప్ లో టాప్ స్కోరర్ ఎవరో తన అభిప్రాయాన్ని తెలిపాడు. వరల్డ్ కప్ టాప్ స్కోరర్ గురించి మాట్లాడుతూ పాంటింగ్ ఇలా అన్నాడు.. "అభిషేక్ శర్మ స్టార్ బ్యాటర్. ఎక్స్ పీరియన్స్ లేకపోవడం అతనికి సానుకూల విషయం అని నేను భావిస్తున్నాను. 2026 టీ 20 వరల్డ్ కప్ లో అభిషేక్ టాప్ స్కోరర్. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ కూడ కావొచ్చు. అతని హిట్టింగ్ అద్భుతంగా ఉంటుంది. అభిషేక్ ఆడితే ఇండియాకు వరల్డ్ కప్ గెలవడం పెద్ద కష్టం కాదు. ఒకవేళ అతను విఫలమైతే ఇండియా వరల్డ్ కప్ ఆశలు సంక్లిష్టం అవుతాయి. ఈ వరల్డ్ కప్ కు అభిషేక్ ఇండియాకు చాలా కీలకం. నేను అభిషేక్ శర్మ మొదటి కోచ్ ని. 17 ఏళ్ళ వయసులో ఢిల్లీ జట్టులో ఉన్నప్పుడే చాలా ప్రభావం చూపించాడు. అభిషేక్ పై నాకు భారీ అంచనాలు ఉన్నాయి". అని పాంటింగ్ చెప్పుకొచ్చాడు.

**తొలిసారి 20 జట్లతో టీ20 వరల్డ్ కప్:**

ఈ సారి ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. భారత్, శ్రీలంక, స్కాట్లాండ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి. ఇండియా, పాకిస్తాన్ , అమెరికా (ఖూూ), నమీబియా, నెదర్లాండ్స్ ఒకే గ్రూపులో ఉన్నాయి. భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

**నెంబర్ వన్ ర్యాంక్ లో అభిషేక్ శర్మ:**

అభిషేక్ శర్మ ప్రస్తుతం టీ20 ఫార్మాట్ లో నెంబర్ వన్ బ్యాటర్ గా ఉన్నాడు.

వరల్డ్ క్రికెట్ లో నెంబర్ వన్ బ్యాటర్ గా కొనసాగుతున్న అభిషేక్ అంచనాలకు తగ్గట్టుగా ఆడుతున్నాడు. ప్రత్యర్థి, వేదిక, బౌలర్ తో సంబంధం లేకుండా తన బ్యాటింగ్ తో బౌలర్లకు చెమటలు పట్టిస్తున్నాడు. న్యూజిలాండ్ తో జరిగిన తొలి టీ20లో కేవలం 35 బంతుల్లోనే 84 పరుగులు చేసి కివీస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఓవరాల్ గా ఈ సిరీస్ లో 45 యావరేజ్.. 250 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేశాడు.

# ఇలాగైతే కంగారులను కష్టమే: ఆస్ట్రేలియాకు వరుస షాకులు.. వరల్డ్ కప్ నుంచి ముగ్గురు మొనగాళ్లు ఔట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్ కప్ ముందు ఆస్ట్రేలియా జట్టుకు ఊహించని షాక్ లు తగులుతున్నాయి. కొన్నేళ్లుగా ఆ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్న ఫాస్ట్ బౌలర్స్ పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజల్ వుడ్ అందుబాటులో ఉండడం లేదు. కొన్ని నెలల క్రితం స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇటీవలే వెన్ను గాయం కారణంగా పాట్ కమ్మిన్స్ టీ20 వరల్డ్ కప్‌కు దూరమయ్యాడు. తాజాగా జోష్ హేజల్ వుడ్ వరల్డ్ కప్ లోని గ్రూప్ మ్యాచ్ లకు దూరం కావడంతో కంగారులకు వరల్డ్ కప్ ముందు కోలుకోలేని దెబ్బ తగిలింది. హేజల్ వుడ్ మడమ గాయంతో బాధపడుతున్నాడు. ఈ స్టార్ పేసర్ ప్రస్తుతం సిడ్నీలో పునరావాసం పొందుతున్నాడు. వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టుతో పాటు జోష్ ఇండియాకు ట్రావెల్ చేయడం లేదు. హేజల్ వుడ్ స్థానంలో సీన్ అబాట్ ను ట్రావెలింగ్ రిజర్వ్ గా ఎంపిక చేశారు. గాయం కారణంగా యాషెస్ సిరీస్ కు దూరమైన ఈ ఆసీస్ పేసర్..పూర్తి ఫిట్ నెస్ సాధించడానికి కష్టపడుతున్నాడు. సూపర్ 8 మ్యాచ్ లకు కూడా హేజల్ వుడ్ అందుబాటులో ఉండడం అనుమానంగా మారింది. హేజల్ వుడ్ తో పాటు మరో ఫాస్ట్ బౌలర్ నాథన్ ఎల్లిస్ కూడా ఫిట్ బేస్ సమస్యలతో బాధపడుతున్నాడు.

**వెన్ను గాయంతో కమ్మిన్స్ ఔట్:**

స్టార్ బౌలర్ పాట్ కమ్మిన్స్ టీ20 వరల్డ్ కప్‌కు దూరమయ్యాడు. వెన్ను గాయం కారణంగా ఈ మెగా టోర్నీ నుంచి కమ్మిన్స్ వైదొలిగినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. అతడి స్థానంలో బెన్ డ్వార్షుయిస్‌ను జట్టులోకి తీసుకున్నట్లు తెలిపింది. ఈ మార్క్యూ ఈవెంట్‌కు కమ్మిన్స్ దూరం కావడం ఆస్ట్రేలియాకు భారీ ఎదురు దెబ్బనేనని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ టీమ్‌లో ప్రధానంగా రెండు మార్పులు చోటు చేసుకున్నాయి. వెన్ను గాయం కారణంగా పాట్ కమ్మిన్స్ మెగా టోర్నీకి దూరం కాగా అతడి స్థానంలో బెన్ డ్వార్షుయిస్‌ను ఎంపిక చేసింది. ఇక, తాత్కాలిక జట్టులో ఉన్న మాట్ షార్ట్‌ను తప్పించి అతని స్థానంలో మాట్ రెన్షాను జట్టులోకి తీసుకుంది. సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.

పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజల్ వుడ్ త్రయం లేకుండా ఆసీస్ పేస్ బౌలింగ్ కొంచెం బలహీనంగా మారింది. ఇటీవలే పాకిస్థాన్ తో జరిగిన మూడు మ్యాచ్ ల టీ20 సిరీస్ ను ఆస్ట్రేలియా 0-3 తేడాతో కోల్పోయింది. బ్యాటింగ్ దుర్భేధ్యంగా కనిపిస్తున్నా బౌలింగ్ లో మాత్రం కంగారూల జట్టుకు ఇబ్బందులు తప్పేలా లేదు. స్పిన్నర్ ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్ పై ఆసీస్ భారీ ఆశలు పెట్టుకుంది. జట్టులో ఎక్కువగా ఆల్ రౌండర్లు ఉండడం కలిసొచ్చే విషయం.

# USAతో ఇండియా 'ఏ' వార్మప్ మ్యాచ్.. అందరి దృష్టి అతడిపైనే.. లైవ్ స్ట్రీమింగ్ ఎందులో చూడాలంటే..?





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 వార్మప్ మ్యాచ్ లకు రంగం సిద్ధమైంది. సోమవారం (ఫిబ్రవరి 2) నుంచి వార్మప్ మ్యాచ్ లు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా నేడు ఇండియా ఏ (ఫిబ్రవరి 2) యూఎస్ఏతో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ లో ఇండియా సీనియర్ జట్టు ఆడడం లేదు. చిన్న జట్టు కావడంతో బీసీసీఐ భారత 'ఏ' జట్టును ప్రకటించింది. జియో హాట్‌స్టార్ యాప్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లోవార్మప్ మ్యాచ్ లు ప్రత్యక్ష ప్రసారమవుతాయి. మ్యాచ్ సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమవుతుంది. డీవై పాటిల్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఖూూతో నేడు జరగబోయే మ్యాచ్ లో అందరి కళ్ళు టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మపైనే ఉన్నాయి. గత నెలలో విజయ్ హజారే ట్రోఫీ ఆడుతూ తిలక్ గాయపడ్డాడు. ఈ క్రమంలో న్యూజిలాండ్ తో జరిగిన ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ కు దూరమయ్యాడు. పూర్తి ఫిట్ నెస్ సాధించిన ఈ హైదరాబాదీ కుర్రాడు వార్మప్ మ్యాచ్ లో రాణించి గాడిలో పడాలని టీమిండియా యాజమాన్యం భావిస్తుంది. తిలక్ వరల్డ్ కప్ స్క్వాడ్ లో ఉండడంతో తనను తాను నిరూపించుకోవడం ఈ యంగ్ ప్లేయర్ కు చాలా కీలకం. తిలక్ తో పాటు రవి బిష్ణోయ్, రియాన్ పరాగ్ కూడా వరల్డ్ కప్ స్క్వాడ్ లో సుందర్ స్థానంలో ఎంపికయ్యే అవకావం ఉంది. దీంతో వీరిద్దరూ రాణించడం తప్పనిసరి. సోమవారం (ఫిబ్రవరి 2) నుంచి ఫిబ్రవరి 6 వరకు వార్మప్ మ్యాచ్ లు జరుగుతాయి. మొత్తం 5 రోజుల పాటు 15 మ్యాచ్ ల షెడ్యూల్ ను ఏర్పాటు చేశారు. మొత్తం మూడు వార్మప్ మ్యాచ్ లు టీమిండియా ఆడాల్సి ఉంది. ఇండియా ఫిబ్రవరి 4 న సౌతాఫ్రికాతో వార్మప్ మ్యాచ్ ఆడుతుంది. ఇండియా వరల్డ్ కప్ లో ఆడబోయే లీగ్ మ్యాచ్ కు మూడు రోజుల ముందు డీవై పాటిల్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు జరుగుతుంది. అమెరికా, నమీబియాలతో జరగబోయే వార్మప్ మ్యాచ్ ల కోసం సీనియర్ జట్టు కాకుండా ఇండియా 'ఏ' జట్టు ఆడనుంది. బీసీసీఐ భారత 'ఏ' జట్టును సోమవారం (ఫిబ్రవరి 2) ప్రకటించింది. భారత ఏ జట్టుకు బదోనీ కెప్టెన్సీ చేయనున్నాడు. స్క్వాడ్ లో తిలక్ వర్మను కూడా ఎంపిక చేశారు. మన్ ధీర్, అశుతోష్ శర్మ, ప్రియాంష్ ఆర్య, ఉర్విల్ పటేల్, పరాగ్ జట్టులో సత్తా చాటడానికి సిద్ధమయ్యారు. ఇటీవల న్యూజిలాండ్ తో జరిగిన టీ20 సిరీస్ లో ఆడిన రవి బిష్ణోయ్ ని ఎంపిక చేశారు. మానవ్ సుతార్, విప్రజ్ నిగమ్ రూపంలో ఇద్దరు స్పిన్-బౌలింగ్ ఆల్ రౌండర్లు ఉన్నారు. గుర్జప్నీత్ సింగ్, ఖలీల్ అహ్మద్, మయాంక్ యాదవ్, అశోక్ శర్మ లతో పేస్ విభాగాన్ని ఎంపిక చేశారు.



# ట్రెండీ అవుట్ ఫిట్ లో మృణాల్ అందాలు.. ఆ లుక్ చూసారా?

టాలీవుడ్‌లో 'సీతారామం'తో ప్రతి ఇంటి అమ్మాయిగా పేరు తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్, ఇప్పుడు తన గ్లామర్ , స్టైలిష్ లుక్స్‌తో సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. సంప్రదాయబద్ధమైన పాత్రల్లో ఎంతగా ఒదిగిపోతుందో, మోడ్రన్ బోల్డ్ లుక్స్‌లోనూ అంతే ధైర్యంగా తన బ్యూటీని ఎలివేట్ చేయగలగడం ఆమె ప్రత్యేకత. కేవలం నటనకే పరిమితం కాకుండా, ఫ్యాషన్ ఐకాన్‌గా మారుతూ యువతలో భారీ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. భాషతో సంబంధం లేకుండా తన ప్రతిభతో నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న ఈ భామ, ఫ్యాన్స్ మనసుల్లో చెరగని ముద్ర వేస్తోంది.



**మోడ్రన్ లుక్‌లో వెలిగిపోతున్న మృణాల్:**

తాజాగా ఇన్స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్న ఫోటోల్లో మృణాల్ ఠాకూర్ సరికొత్త స్టైలిష్ మేకోవర్‌తో కనిపిస్తోంది. ఈ పిక్స్‌లో ఆమె ధరించిన మోడ్రన్ అవుట్‌ఫిట్ ఆమె పర్సనాలిటీకి పర్ఫెక్ట్‌గా సరిపోయింది. కెమెరా కళ్లకు తన చూపులతో మంత్రముగ్ధులను చేస్తూ, ఆమె ఇచ్చిన కాన్ఫిడెంట్ ఫోజులు ఫ్యాషన్ ప్రియులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆమె హెయిర్ స్టైల్, ఇయర్ రింగ్స్, సింపుల్ మేకప్ మరియు ఆ యాటిట్యూడ్ ఈ ఫోటోలకు ఒక వింటేజ్ క్లాసిక్ టచ్ ఇచ్చాయి. ఆధునికతను, క్లాస్‌ను మిక్స్ చేస్తూ మృణాల్ చేసిన ఈ ఫోటో షూట్ చూస్తుంటే, ఆమె కేవలం నటి మాత్రమే కాదు, ఒక పర్ఫెక్ట్ మోడల్ అని కూడా నిరూపిస్తోంది.

**సినిమా ప్రయాణం:**

కెరీర్ హిట్స్ , క్రేజీ ప్రాజెక్ట్స్ తో మృణాల్ కెరీర్ ప్రస్తుతం గోల్డెన్ ఫేజ్‌లో ఉంది. తెలుగులో 'సీతారామం', 'హాయ్ నాన్న' వంటి క్లాసిక్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న ఈమె, గత ఏడాది తెలుగులో సినిమా లేకపోయినా బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ 2 మూవీతో అలరించింది. 2023 లో వచ్చిన హాయ్ నాన్న సినిమా సక్సెస్ తరువాత వరుసగా ఆమె నుండి మూవీస్ వస్తాయి అని అనుకున్నారు. అనుకున్నట్టు గానే విజయదేవరకొండ సరసన 2024లో ఫామిలీ స్టార్ వండి మూవీ లో నటించారు.కానీ సినిమా అంతగా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఇక తెలుగులో ఆమె సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఆమె రాబోయే చిత్రాల విషయానికి వస్తే, తెలుగులో అడవి శేషు తో డెకాయిట్ మూవీలో నటిస్తున్నారు. ఇక బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ప్రభాస్ 'ఫౌజి' (ఖీుబయిఱ) సినిమాలో ఆమె కథానాయికగా నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి, ఇది నిజమైతే టాలీవుడ్‌లో ఆమె క్రేజ్ ఆకాశాన్ని తాకడం ఖాయం. అలాగే హిందీలో వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ తన కెరీర్‌ను చాలా ప్లాన్డ్‌గా ముందుకు తీసుకెళ్తోంది. అందానికి కేవలం రూపమే కాదు, ఆత్మవిశ్వాసం కూడా తోడైతే ఎలా ఉంటుందో మృణాల్ ఠాకూర్‌ను చూస్తే అర్థమవుతుంది. అటు వెండితెరపై నటనతో, ఇటు సోషల్ మీడియాలో తన స్టైల్‌తో మృణాల్ చేస్తున్న హంగామా ఇప్పుడప్పుడే తగ్గేలా లేదు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప చిత్రాలతో ఆమె మనల్ని అలరించాలని కోరుకుందాం.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965